క్లుప్తంగా

'కూరెళ్ల'కు సన్మానం



కూరెళ్ల విఠలాచార్యను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

రామన్నపేట : పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను గురువారం బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏలె చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షుడు తాటిపాముల శివక్రిష్ణ, కార్యదర్శి శానగొండ మల్లికార్జున్, గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపాముల లింగస్వామి, రాచకొండ క్రిష్ణ, బత్తుల జంగయ్య, రాపోలు స్వామి, గంజి శ్రీనివాస్, జువ్వగోని మధు, వరికుప్పల శివర్మ, వనం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

భూదాన్‌పోచంపల్లి : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఏఎస్ఐ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ స్కూల్ విద్యార్థులకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ రాజశేఖర్, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, కళాబృందం సభ్యుడు కృష్ణ, కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌వైకేఎస్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా శ్రీనివాస్

చౌటుప్పల్ : కేంద్ర యువజన, క్రీడల శాఖ పరిధిలోని నెహ్రూ యు వ కేంద్ర సంఘట న్ (ఎన్‌వైకేఎస్) ఉమ్మ డి నల్లగొండ జిల్లా అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన ఎర్రగోని శ్రీనివాస్‌యాదవ్ నియమితులయ్యారు. గురువారం నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ డైరెక్టర్ జనరల్ నితీష్‌కుమార్ మిశ్రా ఉత్తర్వులు జారీ చేయగా టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు రమనగోని శంకర్ నియామక పత్రాన్ని అందజేశారు. పలువురు బీజేపీ నాయకులు ఆయనను సన్మానించారు.

సమగ్ర విచారణ జరిపించాలి

బొమ్మలరామారం : విద్యార్థునుల ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మైలారం జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్రె వెంకటేష్,మైలారం గణేష్, సుంచు యాదగిరి,మైలారం నర్సింహ, బాణాల పరుశురాములు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): భువనగిరి ఎస్సీ హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినులు భవ్య, వైష్ణవిలకు గురువారం బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గజరాజు కాశీనాథ్, సత్యనారాయణ, లోడి వెంకటయ్య, బబ్బూరి శివలింగం, యాస వెంకట్‌రెడ్డి, పంజాల వివేకానంద్ పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో లంబాడీ హక్కుల పోరాట సమితి మండల కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా లావుడ్య హరి మోహన్, ధీరావత్ రమేష్, ఉపాధ్యక్షుడిగా ధీరావత్ మోహన్, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా దేవేందర్ నాయక్, మెగావత్ శ్రీకాంత్ నాయక్, ఉపాధ్యక్షులుగా వి. భాస్కర్ నాయక్, మాడోత్ నరేష్ నాయక్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మెగావత్ శేఖర్ నాయక్, రమేష్ నాయక్, అరుణ్ నాయక్, సుమందర్ నాయక్, శ్రీను పాల్గొన్నారు.

మొబైల్‌షాపు యూనియన్ కమిటీ..

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మొబైల్ షాపు యూనియన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రచ్చ పాండు రంగం, ఉపాధ్యక్షులుగా రచ్చ పాండు రంగం, కాశమేని రవికుమార్, కార్యదర్శిగా అవిశెట్టి ముత్యం, సభ్యులుగా నర్సిరెడ్డి, గుజ్జ నరేష్, నాగరాజు, రాము, ఫజల్, సంపత్, సందీప్, శ్రవణ్, ఉమేష్, హౌసింగ్ ఎన్నికయ్యారు.

విద్యార్థులకు అవగాహన

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గిరిజన గురుకుల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు గురువారం మహిళ సంక్షేమ అధికారి భార్గవి ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.

సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

మోత్కూరు : వరిసాగులో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్‌కుమార్ అన్నారు. కొండగడపలో గురువారం రైతు తాటిపాముల రాజు సాగు చేస్తున్న వరి పైరును పరిశీలించారు. ఆయన వెంట పలువురు రైతులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

భువనగిరి రూరల్ : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనంతారం, తాజ్‌పూర్, ముత్తిరెడ్డిగూడెం, బస్వాపురం, బొల్లెపల్లి, నాగిరెడ్డిపల్లి, నందనం, గౌస్‌నగర్, చందుపట్ల గ్రామాల్లో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీఓ అనురాధ, వివిధ గ్రామ పంచాయతీల స్పెషల్ అధికారులు పాల్గొన్నారు.

వలిగొండ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పా గురువారం మండలంలోని గొల్లపెల్లిలో గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా మురుగు కాల్వలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రతకు ప్ర తిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతా రెడ్డి, పల్లవి, ఏపీఓ కేధారీశ్వర్, సుగుణాకర్ రావు, రామ్ మోహన్ రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : అనంతగిరిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగాయి. ఇందులో భాగంగా ఆత్మకూరు(ఎం), పల్లెర్ల, తుక్కాపురం, కొరటికల్ గ్రామాల్లో వీధులను శుభ్రం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ ఎండీ నిరంజన్, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల వ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయి. వారోత్సవాల్లో భాగంగా గురువారం పలు గ్రామాల్లో వీధులు , మురుగు కాల్వలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ కిషన్, డీటీ సురేష్ పాల్గొన్నారు.



వలిగొండ : గొల్లపెల్లిలో మురుగు కాల్వను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు గురువారం కొనసాగాయి. వీధులు, మురికి కాలువల పూడిక తీత పనులు, పిచ్చి మొక్కలను తొలగిం చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సరిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేతగాని తనంవల్లే ప్రాజెక్టుల అప్పగింత

భువనగిరి : కాంగ్రెస్ చేతగాని తనంవల్లే ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే, చలో నల్లగొండ ప్రోగ్రాం భువనగిరి జిల్లా కో ఆర్డినేటర్ సుంకే రవిశంకర్ విమర్శించారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భువనగిరి నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల నల్లగొండకు తీవ్ర నష్టం కలగడంతో పాటు ఎడమ కాల్వ పరిధిలో ఉన్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిగా కేంద్ర బలగాల పరిధిలోకి వెళ్లిందని ప్రాజెక్టు పై అడుగు పెట్టే పరిస్థితి లేదన్నారు. కృష్ణ జలాలపై కేంద్రం పెత్తనంతో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, పాలమూరు జిల్లాల ప్రజలు సాగు, తాగు నీటి కోసం కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. కేసీఆర్ పది సంవత్సరాల నుంచి ప్రాజెక్టులను కాపాడుకుంటు వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే కాంగ్రెస్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిందన్నారు. చలో నల్లగొండ సభలో ప్రాజెక్టు విషయాలను వివరించడం జరుగుతుందని భావంచి కాంగ్రెస్ పార్టీ సభను అడ్డుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. నల్లగొండలో జరిగే సభకు భువనగిరి నియోజకవర్గం నుంచి 20 వేల మంది హాజరు కావాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మాజీ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, పార్టీ పట్టణ మండల కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

అన్నివర్గాల ప్రజలు బీజేపీకి అండగా నిలవాలి



చౌటుప్పల్ : కేంద్ర పథకాలను ప్రజలకు వివరిస్తున్న బీజేపీ నాయకులు



మోత్కూరు : కేంద్ర పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : దేశ భవిష్యత్ కోసం అన్నివర్గాల ప్రజలు బీజేపీకి అండగా నిలవాలిబీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి అన్నారు. గావ్ చలో అభియాన్‌లో బాగంగా గురువారం పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో బీజేపీ నాయకులు పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడు రమనగోని శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, గావ్ చలో అభియాన్ కన్వీనర్ కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, నాయకులు గోశిక పురుషోత్తం, గోశిక మురళి, బడుగు కృష్ణ, గోశిక బావనాఋషి, రాజపేట అశోక్, గోశిక ధనుంజయ్య, చింతకింది కిషోర్, నరహరి పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలోని పలువార్డులో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో చలో గావ్. చలో బస్తీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న విధానాలతో ప్రపంచంలోనే భారతదేశం గొప్ప దేశంగా ఎదిగిందన్నారు. మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంతి నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, శ్రీనివాస్, అంజయ్య, మల్లేషం, తిరుమలేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమం బీజేపీతోనే సాధ్యం

వలిగొండ : పేదల సంక్షేమం బీజేపీతోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని నాగారం, మాందాపురం, సంగం, గోకారం, నెమిలకాల్వ, గొల్లపెల్లి గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కృష్ణ, కమతాల అశోక్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, కందుల తానీషా, యాదిరెడ్డి, మంద నర్సింహ, లక్ష్మణ్, నాగయ్య, సత్తయ్య, జగన్, నాగరాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. గురువారం సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని ఆ విష్కరించారు. కార్యక్రమంలో గనబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు, ఎడ్ల నరేష్, కృష్ణ, పాండు, రమేష్, ఉపేందర్, రామకృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 16న తలపెట్టిన దేశ వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ శ్రీనివాసస్వామికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. దేశవ్యాప్త సమ్మెలో ప్రతిఒక్కరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మి కులు వసంత, రుక్మిణి, ప్రమీల, రాములమ్మ, నరేశ్, ముత్తమ్మ, శారద, హరికృష్ణ, రాజు, శంకరయ్య, బాలయ్య, మమత, శోభ, విక్రమ్ పాల్గొన్నారు.

బీబీనగర్: ఈ నెల 16న తలపెట్టిన దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌కు సంబంధించిన కరపత్రాన్ని గురువారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నర్సింహ, గాడి శ్రీనివాస్, దేవేంధర్‌రెడ్డి, శ్రీరాములు, కిరణ్‌కుమార్, యాదగిరి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి టౌన్: కరపత్రం ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

మోత్కూరు : ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. గురువారం మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో చేపట్టిన ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. ఈ నెల 16న కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టనున్న గ్రామీణ బంద్‌లో రైతులు, కార్మికులు ప్రజలను అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యుడు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, పబ్బు హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సమ్మె నోటీసు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

కేరళ ప్రభుత్వంపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

యాదగిరిగుట్ట: కేరళ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం కేరళ ప్రభుత్వానికి మద్దతుగా పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పుప్పాల గణేష్, ప్రీమియర్ యూనియన్ నాయకులు చెక్క రమేష్ , వెంకటయ్య, నగేష్, శ్రీనివాస్, నరేష్, స్వామి, బాలకృష్ణ ,ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ డి ఉమర్, హమాలి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కంబాల స్వామి, చుక్కల పెద్ద వెంకటయ్య, సీఐటీయూ నాయకులు వెంకటేష్, అనిల్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన దీక్షకు మద్దతుగా గురువారం పట్టణ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కోటంరాజు, గొరిగే సోములు, రాదారపు మల్లేశం, రామచందర్, వెంకటేశం, నరసింహ, ఆంజనేయులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట: ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

తుర్కపల్లి: కేరళ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కేరళ ప్రభుత్వానికి మద్దతుగా ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, కోట నాగరాజు, శ్రీను, రాములు, ఎల్లేష్, మల్లేష్, రవీందర్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

యాదగిరిగుట్ట: ప్రతి కార్మికుడికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏసు రత్నం డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన స్వామి అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఔట్‌సోర్సింగ్ కార్మికలను పర్మినెంట్ చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట మున్సిపాలిటిలో సరైన సిబ్బంది లేరని, వెంటనే సిబ్బందిని నియమించాలన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, మండల కార్యదర్శి కళ్లెపల్లి మహేందర్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ఇన్‌చార్జ్ హరినాధరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మండల కార్యదర్శి గోపగాని రాజు, అందాలు, హరిబాబు, అయిలమ్మ, కరుణాకర్, వెంకటేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసు రత్నం

కళాశాలను తరలించే ప్రయత్నం ఉపసంహరించుకోవాలి

భువనగిరి : జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలను మరో ప్రాంతానికి తరలించే ప్రయత్నం ఉపసంహరించుకోవాలని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలను కొడంగల్‌కు తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసిందన్నారు. అవసరమైతే జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిని లింక్ చేసుకుని మెడికల్ కళాశాలను కొనసాగించాలన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వం విప్‌గా బీర్ల ఐలయ్యలు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం వల్లే మెడికల్ కళాశాల తరలించే ప్రయత్నం జరుగుతుందన్నారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

భూదాన్‌పోచంపల్లి : మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీసభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో జరిగిన పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం సీపీఎం గ్రామశాఖ కార్యదర్శిగా పత్తి భిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిల్ల లింగారెడ్డి, అందెల జ్యోతి, బుచ్చిరెడ్డి, అందెల యాదయ్య, గంగారెడ్డి, బాతుక భిక్షపతి, కంజర్ల అశోక్, పగిళ్ల లావణ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

అడ్డగూడూరు : పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్ర అనిల్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కంచనపలి గ్రామంలోని కస్తూరిబా పాఠశాలను ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల చుట్టూ ప్రహరి నిర్మించాలని గత ప్రభుత్వంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకోలేదన్నారు. పాఠశాలలో మంచి నీటి సమస్యతో పాటు తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చొవడానికి టేబుల్స్ లేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరిక రాకేష్, చింటూ, ఆకాశ్, ప్రిన్సిపల్ సరిత పాల్గొన్నారు.



కస్తూరిబా పాఠశాలలో భోజనాలను పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అనిల్

భువనగిరి సిటిజన్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరిటౌన్ : భువనగిరి సిటిజన్ బడ్డీ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ భట్టు నాగిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పలు పాఠశాలలో యాప్ ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన సదసుస్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ ద్వారా మున్సిపల్ అందించే సేవలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌సీఐ ప్రతినిధులు ఓంప్రకాశ్, అవినాష్, దోసపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

60 రోజుల్లోనే రాష్ట్రం ఆగమాగం

● కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

యాదగిరిగుట్ట : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రాష్ట్రం ఆగమాగం అయ్యిందని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు విమర్శించారుఈనెల 13న తలపెట్టిన చలో నల్లగొండ.. నీళ్ల కోసం జంగ్ సైరన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాహణను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కు అప్పజెప్పి రైతుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ప్రాజెక్టులను కాపాడితే.. రేవంత్‌రెడ్డి కేఆర్ఎంబీకి అప్పగిస్తున్నారని పేర్కొన్నారు. అప్పట్లో చంద్రబాబునాయుడు సాగర్ డ్యామ్ విషయంలో హుషారు చేస్తే కేసీఆర్ తిప్పికొట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతల చేతగాని తనంతోనే సాగర్ డ్యామ్ మన చేతుల్లో నుంచి వెళ్లిపోయిందన్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కాపాడుకోవలసిన సమయం ఆసన్నమైందన్నారు. సాగు జలాలను, ప్రాజెక్టులను రక్షించుకునేందుకు కేసీఆర్ ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని, ప్రజలు, రైతులు అంతా కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పల్లెపాటి సత్యనారాయణ, సూధగాని హరిశంకర్‌గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, గుట్ట వైస్ చైర్మన్ కాటంరాజు, మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బీసు చందర్‌గౌడ్, ఖలీల్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు మిట్ట వెంకటయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, పుట్ట మలేష్, అంకం నర్సింహ, పాండరి, జమాల్, కాంటేకార్ పవన్, క్రాంతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, పక్కన మాజీ ఎమ్మెల్యే సునీత

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రం

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్‌ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటంరాజు అన్నారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవనంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, రదరపు మల్లేశం, రామచందర్, మారయ్య, వెంకటేశం, నరసింహ పాల్గొన్నారు.

స్టీల్ గ్లాసుల పంపిణీ

భువనగిరి : పట్టణంలోని గంజ్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కస్తూరి ఆస్పత్రి నిర్వాహకుడు కస్తూరి లక్ష్మీనారాయణ గురువారం స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రేణుక, సంతోష్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

సాక్షి నెట్‌వర్క్ : భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆలయాల్లో పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన శిబిరాలు నిర్వహించారు.



రక్తదానం చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

సంక్షిప్త సమాచారం

పోస్టల్ సేవలను వినియోగించుకోవాలి

తుర్కపల్లి: పోస్టల్ సేవలను వినియోగించుకోవాలి ఇండియన్ పోస్ట్ పేమెంట్ భువనగిరి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ నవీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోస్టాఫీస్‌లో ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంతోష్, పోస్ట్ మాస్టర్ దేవేందర్, ఏశాల ఉద్దీప్ తదితరులు ఉన్నారు.

రాజమాత ఫౌండేషన్‌కు బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు

మోత్కూరు : వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ రాజమాత ఫౌండేషన్‌కు ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ ఎమర్జింగ్ భరత్ కాన్సవే బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డుకు ఎంపిక చేశారని ఆ సంస్థ నిర్వాహకులు ఉదయ్‌కుమార్, మనోజ్‌కుమార్ తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

మోత్కూరు : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లు అనుచి త వ్యాఖ్యలు చేయడం తగదని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేసి అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనన్నారు.

కుక్కల బెడదను అరికట్టాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ 24వ వార్డు కౌన్సిలర్ రత్నపురం బాలరాం గురువారం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కాలనీ వీధి కుక్కల స్వైరవిహా రం చేస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.

చెక్కు అందజేత

బీబీనగర్: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శోభ ఇటీవల మృతి చెందింది. ఆమెకు పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును గురువారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు బొక్క జైపాల్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, అక్బర్, రాచమల్లు శ్రీను, దస్తగిరి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన పిట్టల అశోక్ అనారోగ్యంతో మృతి చెందాడు. బీజేపీ రాష్ట్ర నాయకుడు పీవీ శ్యామ్ సుందర్‌రావు ప్రకటించిన రూ.10 వేల ఆర్థికసాయాన్ని గురువారం బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి వెంకటేశ్, మండల ప్రధాన కార్యదర్శి అనిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గపతి శ్రీనివాస్, దూసరి గణేస్, దూసరి శ్రీకాంత్, ఉడుత బాల్‌రాజు, సాయిబాబ పాల్గొన్నారు.

తల్లిదండ్రులను వేధించే వారిపై చర్య తీసుకోవాలి

మోత్కూరు : తల్లిదండ్రులను వేధించే వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్స్ సిటిజన్స్ అసోసియేషన్ మోత్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటీ జన్స్ మండల అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి అవిశెట్టి అవిలుమల్లు, జిల్లా సహాయ కార్యదర్శి తొగిటి మనోహరాచారి పాల్గొన్నారు.

చేనేత పరిరక్షణకు నిధులు కేటాయించాలి

మోత్కూరు : చేనేత పరిరక్షణకు రూ.1200కోట్లు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడా రు. చేనేతకు సమగ్రమైన పాలసీ రూపొందించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

రాజాపేట: మండలంలోని నెమిల ఉన్నత పాఠశాల లో గురువారం రాష్ట్రీయ బాల స్వాస్త సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్లు కవిత, ప్రశాంత్, సంగీత, అనిత, ఉపాధ్యాయులు ప్రసూనకుమారి, భారతి, బుగ్గారెడ్డి ఉన్నారు.

కాల్వ పరిశీలన

గుండాల : నవాబుపేట రిజర్వాయర్ కాల్వను గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విధానపరమైన లోపాలతోనే నిర్మించిన నవాబుపేట రిజర్వాయర్ సాగు నీరు గుండాల మండలానికి అందకుండా పోయిందని ఆరోపించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, దశరథ గుప్తా, ఊట్ల భిక్షం, లక్ష్మ ణ్, శ్రీశైలం, యాదగిరి, నరేష్, శ్రీనివాస్, సాయి, పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి భాస్కర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగలక్ష్మి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, సంపత్, బాల భవా ని, ఉపాధ్యాయురాలు అరుణకుమారి, శ్రీనివా సాచారి, నవీన్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.